

అరిగె రామారావు

# తేనెటీగలు

ఆర్టీసీ ఎర్ర బస్సు అడ్డ రోడ్డు దగ్గర ఆగింది. బస్సును చూడగానే చెట్ల క్రింద విశ్రాంతి తీసుకుంటున్న గూడురిక్షాబళ్ళు గబగబా బస్సు దగ్గరికి వచ్చి నిలిచాయి.

బస్సులోంచి ముందుగా ఒక క్రొత్త మల్లు పంచె దిగింది. తర్వాత లోపల్నించి క్రొత్తగాజుల చేతులు ముందుకు వచ్చాయి; ఆకుపచ్చ రంగేసిన క్రొత్తరేకు పెట్టెను క్రొత్తమల్లు పంచెకు అందించాయి.

పెట్టెను చూడగానే రిక్షాబళ్ళవాళ్ళు దగ్గరికి మూగారు.

లోపల్నించి మెల్లగా పారాణి పసుపు పాదాలు దిగాయి.

క్రొత్త పెళ్లికూతుర్ని చూడగానే పెళ్లోళ్ల బేరం తగల బోతుందని రిక్షావాళ్లు ఆశగా లోపట్నించి దిగే మిగతా జనం కోసం చూశారు.

అంతలోనే కండక్టరు దభీమని తలుపేసేశారు.

ఆ శబ్దానికి క్రొత్త పెళ్లికూతురు వులిక్కిపడింది; నేరేడు చెట్టు మీద పిల్లకాకి భయంతో రెక్కలు అదిలించింది.

రిక్షాబళ్లవాళ్లు 'ఇది ఎక్కే బేరమేనా'! అని డౌటుగా క్రొత్త మల్లు పంచెవంక పరకాయించి చూశారు.

బారుచేతుల క్రొత్త తెల్ల చొక్కా. మెళ్లో కోరారంగు క్రొత్త కండువా. చెవులకు వెండి పోగులు. పెళ్లికోసం చేయించుకున్న క్రొత్త క్రాపుకు దట్టంగా పట్టించిన ఆముదమూ. కళ్లకు కాటుకా, బుగ్గన వెలగచుక్కా, చంకలో ముడిచిన పాతగొడుగూ, చూడగానే పల్లెటూరి క్రొత్త పెళ్లికొడుకు అని పోల్చుకోవచ్చు.

పల్లెటూరి క్రొత్త పెళ్లికూతురు ఎలా వుంటుందో ఆ పిల్లకూడ సరీగ్గా అలాగే వుంది. పేట్లంచు క్రొత్త తెల్లచీరా, ఎర్రిరంగు జాకిట్టూ, నీలంరంగు క్రొత్తరిబ్బనేసి కట్టిన కురచజడా — జడలో పసుపుపచ్చ తంగేడు పూలూ, మెళ్లో వెండికంటే, రాత్రి లగ్గంలో కట్టించుకున్న పసుపు తాడూ, చెవులకు ఎర్రరాళ్ల జోడూ, నుదుటున రూపాయికాసంత బొట్టూ, బుగ్గన చుక్కా, మెడక్రింద మెత్తని గంధం పూతలూ సరేసరి? కళ్లకు పెట్టిన కాటుక గురించీ, కాళ్లకు పూసిన పసుపు గురించీ చెప్పనే అక్కర్లేదు? పోతే లేతవళ్లు,బెదురుచూపులూ, నును సిగ్గులూన్నూ?

క్రొత్త పెళ్లి కొడుకు మెళ్లో క్రొత్త కండువాను తీసి తలకు బిగించి కట్టాడు. రేకు పెట్టెను భుజాన పెట్టుకొని, వూళ్లోకి వెళ్లటానికి సిద్దమయ్యాడు.........

'డౌటు' తీరిన రిక్షావాళ్లు నవ్వుకుంటూ మళ్లీ చెట్ల క్రిందకు జేరారు.

రిక్షా పెంటయ్య మాత్రం క్రొత్త పెళ్లికొడుకును ఆనవాలు పట్టి పలకరించాడు. "ఎంకటేశూ? నీవేనా! వోరో అనుకున్నా. లగ్గం సేసు కొత్తున్నావా! పిల్లది ఏవూరు!" అన్నాడు.

ఎంకటేసు సిగ్గుపడుతూ, "రామన్నగూడెం మా మావ కూతురే? తెల్లార గట్టే లగ్గవయింది?" అన్నాడు.

ఎంకటేసు వూరి వయిపుకు దారితీశాడు. అతని వెనుకే ఆపిల్ల పారాణి లేతపాదాలు అనుసరించాయి మిగతా జీవితమంతా ఇక నీ వెనుక నడవడమే మాపని అన్నట్లు?

పెంటయ్య తన ప్రక్కవాడితో చెప్తాతున్నాడు.

".....ఎంకటేసని నాకు తెల్సులే? కొత్తవూరు పెద్దెంకట్రామయ్యగారి సిన్న పాలేరు?..."

"మరి ఈయ్యాళ తెల్లారగట్టే లగివయితే అప్పడే పెళ్లాన్ని ఎంటెంటు కొత్తున్నాడేంటి!" ఆ ప్రక్కవాడు వెకిలిగా నవ్వుతూ అన్నాడు.

ఆమాటలు ఆపిల్ల చెవునపడ్డాయి; సిగ్గుతో పాపం చచ్చిన చావు అయింది?

"రెండ్రోజులుండమని అందరూ సెపితే యిన్నావు కావు? సూడు, అంతా ఏవంటున్నారో!"గొణుగుతూ అంది మెల్లగా.

వెంకటేసు వెనక్కి తిరిగి, "ఏవంటున్నారంటా!" కొంటెగా నవ్వుతూ అన్నాడు.

"అన్నీ నాసేతే సెప్పించు...." క్రొత్త పెళ్లాం లేత పెదాల మీద తొలూత విరిసిన చిరుకోపం? ఎంకటేసు గుండెల్లో పొన్నలు పూలిన వైనం....

అనునయంగా, 'మరెట్టాగే. మంగా? నీ తరుపునా వోరూ ఆడోళ్లు లేరాయె? మీ అయ్య సూడబోతే కల్లుముంతకొకటె అట్టుకొని వూకే సిందులూ గంతులూ ఏత్తున్నాడయ్యె? నాకూ ఎనకాముందూ వోరు లేరు?" అన్నాడు.

మళ్లీ అంతలోకే చిలిపిగా, "ఆసేసుకునే సంబరవేంటో మావూళ్లోనే మన గుడిశలోనే ఈ రేతిరికే సేసుకుందారీ?" అన్నాడు.

**మంగ మళ్ళీ సిగ్గుల సిరిమల్లి అయింది. గుడిసె ముందు వూడ్చి శుభ్రం చేసి నీళ్ళు చల్లి ముగ్గు క్రరేసే లోపల ఎంకటేసు కడవతో నీళ్లు తెచ్చి గాబునింపాడు. కోమటింటికెళ్ళి 'సబ్బుబిల్ల' కొనుక్కొచ్చాడు. పెళ్ళాంతో సరాగాలు ఆడుతూ గాబుకాడ స్నానం చేయసాగాడు.**

''సంబరం ఏంటి సంబరం!'' మళ్ళీ చిరుకోపం.

''ఓయ్ ఓయ్? ఏం తెలియనట్టే? సంబరం ఏంటా! ఆ సంబరం ఏంటో ఈ రాత్తిరికే సూసిత్తాలే?'' కొంటెగా నవ్వుతూ అన్నాడు.

పలచని పెదాల చివర్న అరవిచ్చుకున్న నవ్వును మొగుడికి కనిపించనీయకుండా తల ప్రక్కకో త్రిప్పుకుంటూ, ''సీ? నీవు మరీ ఇంత సిగ్గులేనోడివేంటీ!'' అంది మురిపెంగా.

ఆ మాటకు ఎంకటేసు నోరారా నవ్వేడు.

ఎదురుగా వున్న పొలంలోంచి తెల్లకొంగలు గుంపుగా పైకి లేచాయి. పంట కాలువ మీద నుంచి పైరుగాలి చల్లగా మత్తుగా మెత్తగా విస్తోంది.

మంగ తన మొగుడు వెనుక పొలంగట్లు పైన నడుస్తూ, పంటకాలువలు దాటుతూ, ఆ పచ్చని చేలవంకా, చేలల్లోని ఏతాలు వంకా, పాటలు పాడుతూ పనిపాటలు చేస్తోన్న కూలీల వంకా వింతగా కుతూహలంగా చూస్తూంది; పరిసరాలను చూచే ధ్యాసలోపడి నడకలో వెనక పడుతూంది.

ముందు నడుస్తోన్న ఎంకటేసు మధ్యమధ్యలో ఆగి, వెనక్కి చూస్తూ, ''ఒస్నీ నీసోద్దెం కూలా? ఎంత కొత్త పెళ్లి కూతురు వయితే మా త్తరం మరీ అంత పెళ్లినడక! కూత్తంత కాలు జాడించూ?'' అంటున్నాడు.

పెద్ద చౌదరిగారి చిన్నపొలంలో పన్జేస్తోన్న ఆడకూలీల వంక చూస్తూ ఒకడుగు ముందుకేసి, ''మీ వూళ్లో ఆడోళ్లకు కూలీ ఎంతిత్తారు!'' అని మొగుడ్ని అడిగింది.

''నాల్గురూపాయలు.''

''ఫర్లేదే? మా వూళ్లో అయితే మూడే? మాదుత్తముదనట్టప్వూరు?'' అంది.

నాల్గు అడుగు వేశాక మళ్ళీ ''మీ కామందోరు సమ్రచరానికి నీకెన్నొడ్లు కొలుత్తారు!'' అంది మెల్లగా.

''ఒర్నీయమ్మ నీకప్పుడే ఎన్ని ఆరాలే!'' అన్నాడు నవ్వుతూ.

''అడిగితే తప్పా!'' అని దీర్ఘం తీసింది.

క్రొత్త పెళ్లాం చిరుకోపంలో సాగదీసిన ఆదీర్ఘంఎంకటేసుకు ముద్దుగా, ముచ్చటగా, సరదాగా వుంది; ఆ దీర్ఘంలో సంగీతం వినిపించింది.



''ఒరీయమ్మ నీకు ముక్కు మీదే వుంటుందే కోపం!'' అన్నాడు నవ్వుతూ.

''నీ సెవు కుండదూ ఎండిపోగూ?'' మళ్లీ అదే దీర్ఘం—అదే సంగీతం? అదే ముద్దూ — అదే ముచ్చటా?

''ఒరీయమ్మ ఏంటో అనుకున్నా, సెలాకీ గుంటవే?'' గుండె అంచులు జారే ఆనందంతో మనసారా నవ్వేడు.

పొలంగట్ల మీదా, వాగుల్లో వంకల్లో తనకు

తెలిసినోళ్లు కనిపిస్తున్నారు. తన ప్రక్కన నడుస్తోన్న మంగి వంక తేరిపార చూస్తూ, "అగ్గం సేసుకొస్తున్నారా! పెళ్లి కూతురు అందంగా బాగానే వుందే?" అని పలకరిస్తున్నారు.

తనకు సిగ్గేస్తోంది. తల వంచుకొని, తన ప్రక్కనే నడుస్తున్న పెళ్లాం వంక ఓరగా ప్రేమగా గర్వంగా చూస్తున్నాడు...

చిన్నగా ఆగి చిన్నగా ఆయాసం తీర్చుకుంటూ, "ఇంకెంతటి దూరం వుంది?" అంది.

"ఇప్పుడేనా? కొసింతదూరం? అప్పుటిదాకా ఆగలేకపోతే చెప్పు మా కామందుగారి మొక్కజొన్న తోటలో వుంచే వుంది?" అన్నాడు కొంటెగా.

"సి, పో?" అంది ఓరగా చూస్తూ, దోరగా నవ్వుతూ...ఊరు దగ్గరవుతున్న కొద్దీ జనాల పలకరింపు యెక్కువవుతూ వున్నాయి.... క్రొత్త పెళ్లాన్ని వెంటేసుకొని నడుస్తోన్న ఎంకటేశానికి తన గుడిశ దగ్గరపడుతున్న కొద్దీ ఛాతీ గర్వంతో వాళ్లోరి పెద్దదెరుపు కళింగ మంతవుతూంది...దేముడి దగ్గర వరాలు పొంది వస్తోన్న తపోధనుడులాగా, దేశాలు గెలిచి విజయోత్సాహంలో విజయలక్ష్మిని వెంటపెట్టుకొని వస్తోన్న వీరయోధుడులాగా గర్వంగా, ఆనందంగా, హుషారుగా నడుస్తున్నాడు....

అల్లంతదూరంలో మామిడితోపు ప్రక్కన గంగానమ్మ చెట్టు ఎదురుగా కనిపిస్తోన్న ఒక చిన్నతాటాకు గుడిశను చూపించి, "ఇదేనే మంగా మన యిల్లు?" అన్నాడు గర్వంగా.

మంగా తొందర తొందరగా ముందుకి నడిచింది....

ఆటల్లో అట్టొయి చేతులు చాచినట్లు మట్టిగాతా చిన్నదటి దటిలోపల, చిన్న బొమ్మరిల్లులాంటి యిల్లుగుడిశా

పెండ్లినుంచీ సాన నుంచీ కాస్తా ఆగుడిశకు 'పెద్ద దిక్కు' లాంటి పెద్ద నేసమానూ...మంగకి తన యిల్లు కంటపడగానే కడుపునిండి పోయింది; పండుగ చేసుకున్నట్లేవుంది?

ప్రక్కకు తిరిగింది తనకు అండగా, పెద్ద కొండగా తన బ్రతుకు పండగా, తనకు మనస్సయిన తన బావ?

ముద్దులు మూటగట్టే ఆ గుడిశా, ఆ నేసమానూ ఒక ఎత్తు? తన బావ ఒక్కడే ఒక ఎత్తు?

మంగకు తన కలలు పండినట్లు, గుండె కొలనులు నిండినట్లనిపించింది?

వీళ్లను చూచి ప్రక్క గుడిశల వాళ్లు వచ్చి పరామర్శించారు.

పలకరింపులు అయ్యాక, వచ్చిన వాళ్లు వెళ్లిపోయాక——మంగ చీర ఎగకట్టుకొని, చీపురుకట్ట తీసికొని గుడిశ ముందు వూడవ సాగింది.

ఎంకటేసు వేషం మార్చేశాడు. పాత పంచెను గజ్జలపైకి కట్టుక్కొని, పాత తవ్వాలను తలకు బిగించి కట్టాడు. వంటిమీద మరే ఆచ్ఛాదనా లేదు.

చిన్నప్పట్నుంచీ కాయ కష్టం చేసి కండలు దిరిగిన శరీరం పొటిమ జారిన పడమ చెండపడీ నల్లగా చెక్కిన రాతి శిల్పం లాగా మెరిసి పోతూంది.

కళకళ

Mallik





**ఆఫీసర్ జోకు**

"ఎంత కష్టపడి జోకువేసినా పగలబడి నవ్వే వాడివి. ఈరోజు మంచి జోకు వేసినా నవ్వుతం లేదేం?" అడిగాడు ఆఫీసర్

"రేపటి నుంచి నేను రిటైరవుతున్నానండి..." చెప్పాడు గుమాస్తా.

-కె. సుజాత, ఉదయగిరి

గోదాలోకి దిగిన కుస్తీవీరుడులాగా వున్న మొగుడి వంక మంగ వూడవడం కూడ మర్చిపోయి, కన్నార్పకుండా చూస్తోంది.

"ఏవ్ం, ఏంటి అట్టా సూత్తున్నావు!" అన్నాడు.

మంగ వులిక్కిపడ్డది. బలవంతంగా చూపుల్ని ప్రక్కకి లక్కుంటూ, "ఏడికి బయలెళ్లావు" అంది.

"నూతికెళ్లి నీళ్ల తేటానికి?"

"నీళ్లా? దేనికి!" అమాయకంగా అడిగింది.

"నీళ్లు దేనికంటదేంట్రా! ఇద్దరం తానం సేయకుండానే రేత్తిరికి సోబనం సేసుకుంటామా?"

మంగకు ఎక్కడలేని సిగ్గూ ముంచుకొచ్చింది. "అబ్బబ్బ, నీకదే దేసకండా!" అంది వోరగా చూస్తూ.

"అక్కడికి నీకు లేనట్టు!" కొంటెగా అన్నాడు.

మంగ మళ్లీ సిగ్గుల సిరిమల్లి అయింది....

మంగా గుడిశ ముందు వూడ్చి శుభ్రంచేసి నీళ్లు చల్లి ముగ్గు క్రేసే లోపల ఎంకటేసు కడవతో నీళ్ళు తెచ్చి గాబునింపాడు. కోమటింటికెళ్లి 'సబ్బుబిళ్ల' కొనుక్కొచ్చాడు.

వంటికి సబ్బు పట్టిస్తూ, పెళ్లాంతో సరాగాలు ఆడుతూ ఎంకటేసు గాబుకాడ స్నానం చేయసాగాడు.

మొగుడి వంటి కండల వంక రెప్పార్పకుండా

మురిసెంగా చూస్తూ, "అబ్బో? నీవు రోజూ సబ్బిళ్ల వాడుతావా?" అంది.

"రోజూ సబ్బిళ్ల వాడటానికి నేనేం డబ్బున్న కామందునా, బూమున్న బుగతనా! ఇవ్వాళ మనకు 'ఇది' గా, అందుకని పెసల్?" కొంటెగా నీళ్లు పెళ్లాం మీదకు చల్లుతూ అన్నాడు.

వూడ్చిన పోగులోంచి గుప్పెడు వేపకాయలు తీసి, "ఇదిగో ఇది మా పెసల్?" అంటూ మొగుడి మీదకు విసిరి, కిలకిలా నవ్వుతూ గుడిశలోకి పారిపోయింది....

ఎంకటేసు స్నానం చేసి ఇందాక విప్పిన క్రొత్త బట్టలు వేసుకొని బయటికి వెళ్లాడు.

మళ్లీ అతను తిరిగి వచ్చేసరికి మంగ పొయ్యిమీద అన్నంకుండ ఎక్కించింది.

మొగుడి చేతిలోని పొట్లాలు.వంక ఆశ్చర్యంగా చూస్తూ, "ఏంటయి!" అంది.

"ఏంటా! ఎందు సేపలు?" ఎక్కిరింతగా అన్నాడు.

మంగ మూతి ముడ్చుకుంది.

"ఎర్రి మొఖమా? ఇయిగో, ఇది మల్లెపూల పొట్లం? రేతిరికి నీవు తల్లో ఎట్టుకొని గుమ్మగా తయారవ్వాలన్నమాట? ఈ పొట్లంలోని బెల్లం జిలేబులు! ఒకళ్ల కొకళ్లం తినిపించు కోవాలన్నమాట!"

"మరా సిన్నపొట్లం!"

"ఇదా? దీని విషయం వుప్పుడే సెప్ప కూడదు! రేతిరికి బువ్వ తిన్నాక, గుడిశలో దీపం ఆరిపేకా...అప్పుడు దీన్ని యిప్పదీయాలా!" వూరిస్తూ మురిపిస్తూ అన్నాడు.

"నీదంతా సోద్దెమే? సెప్పక పోతే పోన్లే?" బుంగమూతి పెట్టింది.

"ఒస్సోస్? దీనికే అంత కోపనూ! మొగం సూడు ఎట్టా పెట్టిందో మా అమ్మగారేసే మాడు సెక్కలాగా?"

మంగ తలవంచుకొని పొయ్యిలో పుల్లలు కదిలిస్తూ మౌనంగా కూర్చుంది.

"కోపం సాల్లేగాని, సెప్పుతున్నా యిను మరి? ఈ సిన్న పొట్లం లోయి కిల్లీలు? అసలు నీకు కిల్లీలంటే ఏంటో తెల్సా! రెండ్నీ నీనోట్లో ఒకటీ, నా నోట్లో ఒకటీ ఎట్టుకొని నీనోట్లోది నానోట్లోకి, నానోట్లోది నీనోట్లోకి వూరికే మారుసుకోవాలన్నమట?" సీరియస్‌గా ఒక థియరీ చెప్పుతున్నట్లు పోజు పెట్టాడు.

"ఓలమ్మో, ఏంటో అనుకున్నా నీకు శానా తెలుసే?" సంబరంగా అంది.

"అప్పుడే ఏవయిందీ!" అంటూ లోపలికి వెళ్లి కుక్కినులక మంచం బయటికి తీసికొచ్చాడు. వేపచెట్టు క్రింద వాల్చాడు.

"ఆర్నీ మాపిటేల దాకా బద్దరంగా పెట్టు. లేపోతే ఏ కుక్కో తినిపోద్ది? నేనీలోపల ఈ మంచం పని సూత్తా!" అన్నాడు.

"ఈ రేతిరంతా జాతరేనే బుల్లా?" అని వుషారుగా కూనిరాగం తీస్తూ కాళ్ళకట్ట బిగిస్తూ కూర్చున్నాడు.

మంగ పొయ్యిమీద అన్నంకుండ దింపి వచ్చి, జడ విప్పుకుంటూ కూర్చుంది.

మంచాన్ని బిగదీయడం పూర్తిచేసి, బిగిసిన నులకను అరచేత్తో కొట్టుతూ "ఇప్పుడు ఇట్టా 'టయ్' మంటుందా! మళ్లీ పొద్దుటికి 'గొయ్యి' అవుతుంది?" అన్నాడు నవ్వుతూ.

"మళ్లీ గొయ్యి ఎందుకవుతుంది బావా?" అంది అమాయకంగా

"మళ్లీ గొయ్యి ఎందుకవుతుందా! ఓరీయమ్మ దీనికేం తెలియదహే?" అన్నాడునాటకీయంగా.

.....ఇంతలో బయట దడి అవతల్నుంచి, "ఓరి ఎంకటేశా?" అని పిలుపు వినిపించింది.

ఎంకటేసు తల ఎత్తి చూశాడు.

తన కామందు పెద్ద వెంకట్రామయ్యగారు మామిడితోట నుంచి యింటికి తిరిగి వెళ్లుతూ ఎంకటేసుని చూచి ఆగాడు.

పై కండువాను హడావుడిగా తలకు చుట్టుకుంటూకామందుగారి దగ్గరకు పరుగెత్తికొని వెళ్లాడు.

"ఏరా? ఎప్పుడొచ్చావు! లగ్గం అయిందా!" అని కామందు పెద్దరికంగా పలకరించాడు.


బుద్ధిగా చేతులు కట్టుకొని వినయంగా తల వూపేడు.

"మరి నీ పెళ్లాన్ని తెచ్చావా! ఏదీ!" అంటూ కామందు గుడిశవయిపు చూశాడు..

ఎంకటేసు, 'మంగా, మంగా?' అని కేకేసి పిలుస్తూ హడావుడిగా గుడిశవయిపు పరుగెత్తాడు.

మంగ పిలుపువిని గుడిశ బయటికి వచ్చింది.

గుడిశముందు మాణిక్యదీపంలాగా వెలిగి పోతున్న ఎంకటేసు పెళ్లాన్ని అబ్బురంగా



**కుక్క**


అవసానదశలో తనని సరిగ్గా చూడని కొడుకుతో తండ్రి ఇలా అన్నాడు.

"నీకన్నా ఆ కుక్కనయం దానికి విశ్వాసమైనా వుంటుంది. నీకదీలేదు"

"బలే జోకేశావునాన్నా! దాన్లాగే నాకూవిశ్వాసముంటే నన్నందరూ కుక్కనని అనుకోరూ! మనిషిగా గుర్తిస్తారా?" సమాధానమిచ్చాడు కొడుకు.

—ఎస్. రాజేశ్వర రావు (వైజాగ్)

**ఊయల** —AVM



చూస్తూకామందు పెద్దవెంక్రటామయ్య అప్రయత్నంగా దడి దాటి లోపలికి వచ్చాడు.

"మా అయ్యగారే? దండం పెట్టు?" సంభ్రమంగా అన్నాడు.

ఎంకటేసూ మంగా క్రిందకు వంగి కామందుగారి కాళ్లకు మొక్కారు.

పెద్ద వెంక్రటామయ్యకు ఏవని దీవించాలో తెలియక, నల్లరంగేసిన కోరమీసాన్ని ఠీవిగా దువ్వుకుంటు, "మంచిది, మంచిది?" అన్నాడు.

వంట్లో 'చేవ' చచ్చినా, 'యావ' చావని కళ్ళ మంగ అంగాల పొంకాలను ఆబగా చూస్తోన్నాయి. పెద్ద వెంక్రటామయ్య 'చిన్న వెంక్రటామయ్య' లాగా కనిపించాలని తలకూమీసాలకూ నల్లరంగేసుకుంటాడు. రంగు జుట్టుకొచ్చిన ముసలితనాన్ని దాచినా, మీదబడ్డ వయస్సు మొగంలోని ముడతల్ను దాచలేక పోతుంది. భార్య చనిపోతే ఈ మధ్యనే ఒక పడుచుపిల్లను మళ్లీ పెళ్లి చేసుకున్నాడు. వెంక్రటామయ్యకు కొడుకులు లేరు. కూతుళ్లందరికి పెళ్లిల్లయి కాపురాలకు వెళ్లిపోయారు.

"మంచి గుంటనే పట్టావురా?" అన్నాడు మంగ మీదనుంచి చూపు మరల్చుకోలేక.

మంగ కుంచుకు పోయింది ఆయనచూచే లేకి చూపులకు.

"రేపు మనింటిని తీసికసచ్చి మీ అమ్మగార్కికూడ సూపించు! వత్తాసు వత్తానే పిల్లా?" అంటూ ప్రక్కకి తిరిగాడు.

అలా ప్రక్కకి తిర్గుతున్నప్పుడు ఆయన చూపులు ఎంకటేసు గుడిశ ముంగిరవున్న వేపచెట్టు మీద పడ్డాయి. అలా పడ్డ చూపులు ఒక చోట స్థిరంగా నిల్చిపోయాయి.

తమ అయ్యగారి చూపు లను అంతగా ఆకట్టుకున్నది ఏంటా అని ఎంకటేసు కూడ ఆశ్చర్యంగా చూశాడు.

వేపచెట్టు చిటారు కొమ్మకు పరకమూటంత పెద్దదిగా ఒక పెద్ద తేనెతుట్టె కనిపించింది.

"తేనెతుట్టె బాగా పట్టెందిరా?"

"సిత్తం సిత్తం!" చేతులు కట్టుకొని కామాందుగారి వెనుక నడుస్తూ 'తాళం' వేశాడు.

"దాన్ని దులిపి మనింటికి పంపించరా!" రోడ్డు మీదకు వస్తూ అన్నాడు.

"రేపు నేను పన్లోకి వచ్చేటప్పుడు తెత్తానండయ్య! సన్నగా సణుగుతూ అన్నాడు.

"రేపటిదాకా కాదురా! ఇయ్యాళే కావాలి! మాంఛి నికార్సయిన పుట తేనె ఎక్కడ దొరుకుతుందా అని సూత్తున్నా. నీ సెట్టుకే కనిపించింది. ఇప్పుడే దులిపి మనింటికి తీసుకురా!" అని ఆర్డరేశాడు.

అయ్యగారు ఆర్డరేసిన తర్వాత తప్పేదేముంది?

క్షణంలో రంగంలోకి దూకాడు. మళ్లీ నీరుకారి పంచె ఎగకట్టాడు. ఎండు పుల్లలూ, వరిచెత్తా ప్రోగుజేసి కుప్పేసి వెలిగించి చెట్టుకు పొగపెట్టాడు.

జీవుడ్ని ఆవరించే 'మాయ' లాగా పొగంతా చెట్టునూ, గుడిశనూ చుట్టేసింది. ఆ పొగకు మంగకు వుక్కిరి బిక్కరయి కళ్లవెంట నీళ్లు కారసాగాయి.

మంగ బాధతో కళ్లు నులుముకుంటూ, "ఏంది బావ! వుప్పుడే ఈ పనెట్టుకున్నావు!" అంది విసుగ్గా.

"మరయ్యగోరు కావాలన్నారుగందే!" అమాయకంగా అన్నాడు.

"అంటేమాతరం! వుప్పుడు సెప్పితే వుప్పుడే సేయాలా?" నిష్ఠూరంగా అంది.

"కామందుగోరి పనంటె మిటేలు మీద జరిగిపోవల్సిందేనే ఎర్రిమొకమా! ఆళ్లుంది ఆడర్లేయటానికి; మనం వుంది ఆళ్ల ఆడర్ల పెకారం సేయటానికేనే!" అంటూ తలగుడ్డ బిగించికట్టాడు.

చూర్లోని కొడవలి తీసికొని, "ఎంతసేపే మనం తల్సుకుంటే సిటికెలో అయిపోద్దే" అంటూ వుషారుగా చెట్టెక్కటానికి సిద్ధమయ్యాడు.

"బద్దరం బావా!" అని జాగ్రత్త చెప్పింది.

ఎంకటేసు నవ్వుతూ చెట్టుపైకి చరచరా ప్రాకాడు — చిటారికొమ్మకు చేరుకున్నాడు. అక్కడ్నుంచి క్రింద వున్న మంగకేసి చూచి చిలిపిగా నవ్వాడు. వేపకాయలు దూసి మంగమీదకు పడేలా వేశాడు. మంగ నాలిక బయటపెట్టి ఎక్కిరించింది. అలా నవ్వుతూ తేనెటీగలన్నీ ఎగిరిపోవటంతో పాడుబడ్డ యిల్లులాగా బావురుమంటున్న తేనెతుట్టెను కొడవలితో కదిలించాడు.

అంతే, ఎంకటేసు గాబరాగా కేకలు పెట్టాడు అతని కేకలకు మంగ కెవ్వున కేకేసింది. భయంతో గజగజ వణికసాగింది.

ఎంకటేసు గుబురు కొమ్మల మధ్య, రెక్కల



## కోరిక

ఉరికంబం ఎక్కబోతున్నాడు పిచ్చయ్య "నీ ఆఖరికోరిక ఏమిటి?" అడిగారు అధికారులు

"అయ్యా! నా తరపున వాదించిన లాయర్‌కి ఇచ్చిన రెండు వేలూ వడీతో సహా వసూలు చేసి నా కుటుంబానికి అందజేయండి" అని చేతులు జోడించాడు పిచ్చయ్య

-ఎమ్. రాజేశ్వర రావు [వైజాగ్]

## సర్దుబాటు



విరిగిన పక్షిలాగా గిరికీలుకొట్టుతున్నా డు. ఇటూ అటూ కొట్టుకుంటూ వున్నాడు. కేకలు పెట్టుతున్నాడు.

మంగ, "ఏటయింది బావ? ఏటయింది బావ?" అని కేకలు పెట్టుతూంది....

"ఈగలే! ఈగలు కుట్టుతూవున్నాయి!" అని అరిచేడు పైనుంచి.

"సెబితే యిన్నావు కాదు......" అని ఏడుస్తోంది. "వచ్చేయ్ బావా! కిందికి బేగి వచ్చేయ్!" కేకలుపెట్టి అరుస్తోంది........

ఈ గొడవకు చుట్టు ప్రక్కల గుడిశలవాళ్లు అంతా వచ్చారు.......

ఎంకటేసు ఎట్టకేలకు క్రింది కొమ్మల మీదకు వచ్చి అక్కడ్నుంచి క్రిందకు దూకాడు. అతని చేతిలో తేనె తుట్టె వుంది. విజయం సాధించిన వీరుడులాగా గర్వంగా రొమ్ములు విరుచుకున్నాడు. కామందుగారి ఆజ్ఞను పాలించాలని, క్రొత్త పెళ్లాం మెప్పుపొందాలని తేనెటీగలు ఒక ప్రక్కనుంచి కుట్టుతున్నా లెక్కచెయ్యకుండా ఎలాగో తుట్టెను దొరకబుచ్చుకొని వచ్చాడు. దాన్ని నులకమంచం మీద భద్రంగా పెట్టి ఇక డ్యాన్సు చెయ్యటం మొదలుపెట్టాడు. వళ్లంతా దురదలు, మంటలు. వళ్లు గోక్కుంటూ గంతులు వేయసాగాడు. అసలు బాధ అప్పుడు మొదలయింది. క్షణాలమీద వళ్లంతా బుసబుసా దద్దుర్లు పొంగాయి: పెదవి వాచింది. బుగ్గలు కండెలు కట్టాయి. మనిషి రూపే మారిపోయింది.!

మొగుడి బాధ చూచి మంగ లబలబలాడిపోయింది.

"మరి పొగ పెట్టావుకందరా?" అని ముస్సలాయన అన్నాడు.

ఎంకటేసు తేనెతుట్టె వెనకతట్టు వున్న తేనెటీగలను చూసుకోలేదు. కొడవలితో తుట్టెను కదిలించేసరికి అవన్నీ కసిగా అతని మీదకు దాడిచేశాయి. ఈ అదను చూచుకొని మిగతావన్నీ వచ్చాయి. అన్నీ కలిసి ఎంకటేసుని చుట్టుముట్టాయి; కసిదీరా కుట్టాయి.

"ఛీ,ఛా అన్నా కామందోళ్ల కాళ్లకాడ పడి వుండటానికి మీలాటి దిక్కు మాలోళ్లకే చెల్లింది! ఆ తేనెటీగలనన్నా సూసి నేర్చుకోండి! వాటి 'సెమ'ను ఈడు దోసుకోబోయేసరికి అవన్నీ కలిసి ఈడి మీదకి దాడి సేశాయి. ఆటికి మీలాగా కాళ్లున్నాయా? సేతులున్నా యా? నోళ్లున్నాయా? మెదడుందా? ఆటికేం వున్నాయి? అయినా వాటి 'సెతురువు' మీదకు ఎదురు తిరిగాయి! కాళ్లూ, సేతులు, నోళ్లూ, ఆలోచించటానికి మెదడు వున్నా మరి మీరంతా ఏం సేస్తున్నారు?" ఆవేశంగా అన్నాడు అమృతం. అమృతం ఆ గూడెంలో అప్పుడప్పుడే ఊపిరి పోసుకుంటున్న విప్లవపు మొలక!

"ఓరుండరా గుంటడా? సందు దొరికితే సాలు మీటింగ్ పెట్టుతావు?" అని అన్నారెవరో....

—ప్రొద్దు పూర్తిగా గ్రుంకింది. చీకట్లు ముసిరాయి. వేపచెట్టు మీదకు పక్షులు జేరాయి. గుడిశల్లో గ్రుడ్డిదీపాలు వెలిగాయి. ఆకాశంలో చుక్కలు పొడిచాయి.

ఎంకటేసు నులకమంచం మీద మునగదీసుకొని పడుకున్నాడు. వూరికే మూల్గుతున్నాడు.



## మరచి

పార్కులో కూర్చున్నారు ఉమ, ఉమాపతి.

"ఓకళ్ళలోకి చూస్తు-టే అన్నీ మరచిపోవాలనిపిస్తోంది" -న్నాడు ఉమాపతి

"పోనీ నన్ను మరచిపోకూడదూ !" అంది ఉమ

-నగేష్ (విజయనగరం)

వుండి వుండీ మంచం మీదనుంచి ఎగిరెగిరి పడుతున్నాడు. ఫెళ్లున జ్వరం పెట్టుకొచ్చింది. వళ్లు సలసలా కాగిపోతూంది.

మంగ ప్రక్కన కూర్చొని వూరికే బెంబేలు పడిపోతూంది.

అంతకుముందే పెద్దవెంకట్రామయ్యగారి పెద్దపాలేరు కామందుగారు పంపించారని ఒక పెద్ద క్రొత్త ముంత తీసికొని వచ్చి దానినిండా జుంటితేనెను పిండుకొని మిగతా పిప్పిని అవతల పారేసిపోయాడు. పోతూ, పోతూ, "ఆడాంటికి ఎన్నపూస రాయి పిల్లా! ఆ మంటలు తగ్గి సల్లగా ఉంటుంది.!" అని ఒక ఉచిత సలహా పారేశాడు.

తనకు వెన్నపూస ఎక్కడ దొరుకుతుంది? మొగుడి బాధ చూడలేక పోతూంది. ఏం చెయ్యడానికి కాలూ చెయ్యిఆడటంలేదు. ఏమీ చెయ్యలేక ఏడుస్తూ కూర్చుంది.

అప్పటివరకు నవ్వులతో, కేరింతలతో, సరసాలతో, సరాగాలతో మార్మ్రోగిపోయిన ఆ గుడిశ ఇప్పుడు శోక కుటీరం అయిపోయింది.

మంగ ఏడ్పువిని ఎదురు గుడిశ ఎలమందా, వాడి పెళ్లాం సుక్కాం పరుగెత్తుకుంటూ వచ్చారు


ఎంకటేసు పడుతున్న బాధచూచి జాలి పడ్డారు. శివాలయం ఆచార్లు కాడికి తీసికెళ్లితే ఆయట మంచి మందు యిస్తాడని సలహా యిచ్చారు.

రేపటికి అదే తగ్గిపోతుంది, మందు వద్దు మాకు వద్దూ అన్నాడు ఎంకటేసు.

అప్పుడే వెళ్దామని మంగ పట్టు పట్టింది. మంగ కోసమైనా వెళ్లక తప్పలేదు. దుప్పటి కప్పుకొని మూలుగుతూ బయలుదేరాడు. మంగ తను కూడా వస్తానంది. ఎంకటేసు వద్దని వారించి ఒక కుర్రాడ్నీ తోడు తీసికొని వెళ్లాడు.......

ఆచార్లుగారు రెండురూపాయలు తీసుకొని మూడు చూర్ణం పొట్లాలు యిచ్చాడు. ప్రతి మూడు గంటలకొకసారి ఆ చూర్ణాన్ని తేనెతో కలిపి తీసుకోమన్నాడు;

## వార్త



ఏ తేనెకోసం ఈః జ్వరం వచ్చిందో ఆ తేనే అనుపానంగా వాడమని చెప్పాడు ఆచార్లు. ఆ తేనే ఇప్పుడు తన కాడలేదు; పెద్ద పాలేరు వచ్చి మొత్తం పిండుకు పోయాడు.

ఎంకటేసు అక్కడ్నుంచి నేరుగా కామందు గారి యింటికి వెళ్లాడు.

పెద్దవెంక్రటామయ్య అప్పుడే భోంచేసి బయటికి వచ్చాడు. తిన్నది అరగటానికి యింటి ముందు పచార్లు చేస్తున్నాడు. ఆయన ముద్దుల చిన్నభార్య కనకం పంచపాళిలో కూర్చొని తమలపాకులచిలకలు కట్టుతూంది.

ఎంకటేసు కామందుకు జరిగిన సంగతి చెప్పి, "మందులోకి కూత్తంత తేనె యిప్పించండయ్యగోరూ! అన్నాడు.

"తేనా? తేనె లేదురా ఎంకటేశా! నీకాడ్నుంచి తెచ్చిన తేనె ఇందాకే లాట్టు బస్సులో మాపెద్దమ్మాయికి పట్నం పంపించారా!"

"కూత్తంతా అడుగూ బొడుగూ ఏవన్నా వుందేమో సూడండి అయ్యగోరూ--మందు లోకి ఏసుకుంటానికి!" ప్రాధేయబడుతూ అడి గాడు.

"వుంటే యివ్వనురా? నీ తేనె నీకివ్వటానికేంటి? ఆ కుండ కుండ అట్టాగే నీకాడ్నుంచి తెచ్చింది తెచ్చినట్టు పట్నం మన పెద్దమ్మాయి గారికి పంపించేశారా!" అని నొచ్చుకున్నాడు.

"సర్లెండి, ఏంసేత్తాం?" జ్వర తీవ్రతతో ముక్కుతూ మూల్గుతూ కాళ్లీడ్చుకుంటూ నీరసంగా గుడిశ దారి పట్టాడు.

* * *

రాత్రి పదిగంటలవుతూంది....

వేపచెట్టు కొమ్మల సందుల్లోంచి చందమామ ఎంకటేశం గుడిశవయిపు జాలిగా చూస్తున్నాడు. గుడిశలోపల ఎంకటేసం నులక మంచంమీద జ్వరంతో మూల్గుతూ పడుకున్నాడు. మనిషి మన సోదులో లేడు. క్రొత్త పెళ్ళి కూతురు మంగ భర్త కాళ్లకాడ మునగదీసుకొని దిగులుగా కూర్చుంది.దుఃఖంలో బెక్కుతూ మాటిమాటికి కళ్లుతుడుచుకుంటూంది.

గుడిశలోపల గుడ్డిదీపం బిక్కుబిక్కుమంటూంది.

అచార్లుగారు యిచ్చిన మందు పొట్లాలు అనుపానంగా వాడవల్సిన తేనెలేక నేలమీద పడివున్నాయి. మరోప్రక్క, సాయంత్రం ఎంకటేసు తీసికొచ్చిన పొట్లాలు పడివున్నాయి. మల్లెపూలపొట్లం విప్పనే లేదు. కిళ్లీల పొట్లం అట్లాగే వుంది. జిలేబుల పొట్లానికి చీమలు పట్టుతున్నాయి.

తొలకరి ప్రేమలతో తొణిసిసలాడుతూ త్రుళ్ళింతలు పడవల్సిన వాళ్ల తొలిరాత్రి — దిగులుగా, బరువుగా, నీరసంగా వుంది.

భార్యచెవులో ప్రేమతో గుసగుసలాడవల్సిన ఎంకటేసు జ్వరప్రేలాపనలో వున్నాడు.

గుడిశ బయట పడివున్న తేనెతుట్టె పిప్పిని ఒక కుక్క పళ్లతో పీకుతూంది.

ఇక్కడ ఇలా వుంటే — అక్కడ, కామందుగారింట్లో......వాళ్ల పడగ్గదిలో....వాళ్ల పెద్ద పందిరిమంచం మీద......నీలంరంగు బల్బుకాంతిలో......మత్తుగొల్పె మల్లెల వాసనలో...ఈః రాత్రిని శోభన రాత్రిగా మార్చే ప్రయత్నంలో వున్నాడు పెద్దవెంక్రటామయ్య..

ఆయన పడుచు పళ్లాం కనకం తెల్లటి ఆ



## మంచం

"సుధీర్‌కి ఐక్యదేశ మంచం పట్టారట. నిజమేనా?" అడిగాడు గిరి
"అబద్ధం. వాడు మంచం పట్లేదు. దాన్ని పట్టాడు" అన్నాడు హరి.
-బి. ఏ. ఎస్. బాబు (తెనాలి)

పట్టెపరుపుమీద అరమోడ్పుకన్నులతో, పురి విప్పుకున్న మోహంతో తొందర చేసే కోర్కెలతో విరహాగ్నిజ్వాలలు చుట్టిముట్టిన విరహిణిలా వుంది......

పెద్దవెంక్రటామయ్య మధ్యలో గబుక్కున పట్టెమంచం దిగాడు.

అసలే కోర్కెలపెనం మీదవేగిపోతున్న కనకం విసుగ్గా, చిరాగ్గా "ఏడకీ" అంది.

పెద్దవెంక్రటామయ్య సీరియస్‌గా ఎదురుగా వున్న డ్రాయరు దగ్గరకెళ్లాడు. డ్రాయరు సొరుగులోంచి ఒక అట్టపెట్టె బయటకు తీశాడు. అందులోంచి ఏవో పొట్లాలు తీశాడు. అలమర తీశాడు. అందులో మూడు పెద్దపెద్ద తేనె సీసాలున్నాయి. ఒక సీసా బయటికి తీసి పొట్లంలోని చూర్ణాన్ని ఒక తమలపాకులో వేసి, అందులో తేనె వేసి రంగరించాడు. నాలిక బయటపెట్టి తమలపాకును నాకేశాడు.

"ఏంటది అట్టా నాకుతున్నావు?" అంది కనకం.

"ఇదా? 'స్ఖలన తంబిని' (ఖలన స్తంభిని) అని ఆయుర్వేదం మందు. తులం రెండొందల రూపాయిలు. సెసల్‌గా సేయించి పట్నం నుంచి తెప్పించా?" అన్నాడు, తేనె సీసాని మళ్ళీలోపల పెట్టుతూ.

మంచం మీద అర్ధనగ్నంగా పడుకునే, "దేనికీ?" అంది.
"దేనికో ఇప్పుడు నీకే తెలుస్తుంది!" గర్వంగా మీసం దువ్వుకుంటూ మంచం దగ్గరికి వచ్చాడు.

### ఉపసంహారం

వెంకటేసుకు ఒక రాత్రికాడ రవ్వంత తెలివి వచ్చింది...."తేనంతా కామందు యింటోనే పెట్టుకున్నాడురా ఎంకటేశా!"....పెద్దపాలేరు సందకాడ దార్లో కనిపించి, తన గోడు విన్నాక బయటపెట్టిన రహస్యం!....గుర్తుకు వచ్చింది! మళ్లీ అంతలోకే ఆ సాయంత్రం అమ్మృతం అన్నమాటలు గుర్తుకు వచ్చాయి....'ఆ తేనె టీగల్నయినా సూసి నేర్చుకోండి! ఆ తేనె టీగల్నయినా సూచి నేర్చుకోండి!'....ఎంకటేసు పిడికిలి బిగిసింది!

సంబరం V.R.మోహన్.

చినబాబుగారి పాత 'స్కూల్ డ్రెస్' వుంటే ఇవ్వండమ్మగారు... మా రావుడు బస్సులో తిరగాలని సంబరపడుతున్నాడు!

